<u>పత్రికాప్రకటన</u> <u>కాకినాడ, సెప్టెంబర్ 9, 2019.</u>

**నిర్మాణంలో ఉన్న గృహాలకు పెండింగ్ బిల్లులు చెల్లింపు.**

-- జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి .

జిల్లాలో ఇప్పటికే మంజూరు అయి నిర్మాణంలో ఉన్న గృహాలకు పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఈ మేరకు జిల్లాలో బిల్లులు చెల్లించవలసిన గృహాల వివరాలను వెంటనే సేకరించాలని కలక్టరు డి.మురళీధర్ రెడ్డి సూచించారు. సోమవారంనాడు కలక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఈ మేరకు ప్రతి గ్రామం, వార్డులోని గృహాల వివరాలను గ్రామ వాలంటీర్లు చేత సేకరించే పనిని వెంటనే చేపట్టాలని కలక్టర్ సూచించారు. ఈ మేరకు వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు . జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాల పెండింగ్ బిల్లుల వివరాలు వెంటనే సేకరించాలని కలక్టర్ సూచించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇళ్ళ స్థలాల పంపిణీ కోసం కూడా సేకరించిన భూములను సర్వే చేయించి లేఅవుట్లు సిద్ధం చేయాలని కలక్టర్ సూచించారు. ఈ పథకం క్రింద అర్హులైన లబ్దిదారుల వివరాలను వెంటనే ఖరారు చేయాలని కలక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జేసి లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ళస్థలాల పంపిణీ అర్హత కోసం 16 లక్షల మందికి సంబంధించిన వివరాలు పరిశీలన చేయవల్సిఉండగా, ఇప్పటికే 13 లక్షల గృహాలు పరిశీలన జరిగిందన్నారు. అర్హులైన లబ్దిదారుల జాబితాలను ఈ నెల 10వ తేదీన సంబంధిత గ్రామ సభలో ప్రకటించాలని, తుది జాబితాలలో 14వ తేదీ ఖరారు చేసి, 15వ తేదీన ప్రకటించవలసివుందన్నారు. ఈ నివేశన స్థలాల పంపిణీనీ సంబంధిత ఆర్.డి.ఓ.లు స్వయంగా పరిశీలించి, ఈ పనులను వేగవంతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారానికి కలక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ స్పందన పరిష్కారం వేగవంతం అయ్యిందగని, గతంలో 75 శాతం సమస్యల పరిష్కారానికి స్పందిస్తే ప్రస్తుతం 92 శాతానికి చేరిందని అన్నారు. స్పందన ద్వారా జులై నుండి ఇప్పటి వరకు80,070 అర్జీలు వస్తే వాటిలో 74,511 పై స్పందించడం జరిగిందనీ, 5523 చర్యలు తీసుకోవలసి ఉందన్నారు. అర్జీదారుల నుండి వచ్చే అర్జీకి రశీదు ఇవ్వడంతో పాటు నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలక్టర్ తెలిపారు.

**<u>ఎస్.హెచ్.-216 పనులు వేగవంతం చేయాలి:</u>**

జిల్లాలో జాతీయ రహదారి -216 అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న విడతల వారీ పనులను వేగవంతం చేయాలని కలక్టర్ జాతీయరహదారి అధికారులకు సూచించారు. ప్రోజెక్ట్ పనులపై కలక్టరు సమీక్షిస్తూ మొదటి విడతగా కత్తిపూడి నుండి కాకినాడ వరకు చేపట్టిన పనులకు సంబంధించి రాళ్ళు ,

చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని, అదే విధంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. పేకేజీ-2లోని ఆర్.ఓ.బి. పనులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ పనులను నవంబర్ నెలలో ప్రతిపాదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రారంభేంచే విధంగా సిద్ధం చేయాలన్నారు. ప్యాకేజ-3లో చేపట్టే మేజర్ కల్వర్ట్ పనులు పూర్తి చేసి, 2020 మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. ప్యాకేజీ-4 పనుల పట్ల కలక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ పనుల్లో నిర్లక్ష్యం జరిగితే కాంట్రాక్ట్ ఏజెన్సీ మార్చాలని జాతీయ రహదారి అధికారులకు కలక్టర్ సూచించారు.

<u>**సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై సమీక్ష:**</u>

జిల్లాలో 255 వసతి గృహాల మరమ్మత్తుల కోసం 8.91 కోట్ల రూపాయలు ఖర్చుతో చేపడుతున్న పనులు నాణ్యత కలిగి వుండాలని, వీటిని నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కలక్టర్ ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన ఇసుకను ఆర్.డి.ఓ.లకు సంప్రదించాలని కలక్టరు సూచించారు. పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్న ఇసుకను ఈ పనులకు వినియోగించాలన్నారు. వసతి గృహాల మరమ్మత్తు పనులను నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలక్టరు ఆదేశించారు.

జిల్లాలో ఉపాధి హామీ పధకం పై కలక్టర్ సమీక్షిస్తూ ఈ పథకం క్రింద వేతన కూలీలకు పని దినాలను పెంచాలని కలక్టర్ సూచించారు. వనం మనం కార్యక్రమంలో జిల్లాకు నిర్ధేశించిన కోటి 25 లక్షల మొక్కల లక్ష్యాలను ఇప్పటికి 66 లక్షలు మాత్రమే నాటడం జరిగిందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని పాఠశాలలు, రైతు పొలం గట్లు, పరిశ్రమలు, మైనింగ్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నాటాలన్నారు. జిల్లాలో మొక్కలు నాటడంలో పోలీసు శాఖ చేస్తున్న ప్రగతిని కలక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ లో జిల్లా జాతీయ స్థాయిలో 17వ స్థానంలోను, రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందన్నారు. మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాలు అక్టోబర్ 2వ తేదీనాటికి 11 విభాగములలో స్వచ్ఛతా అవార్డులు అందించనున్నట్లు కలక్టర్ తెలిపారు.

గ్రామ సచివాలయం నియామక పరీక్షల నిర్వహణ పై అభినందనలు:

జిల్లాలో మొట్టమొదటి సారిగా పెద్ద సంఖ్యలో హాజరైన గ్రామ సచివాలయ సిబ్బంది నియామకం పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించిన డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జడ్.పి. సిఇఓ యం.జ్యోతి, మూన్సిపల్ కార్పొరేషన్ కమీషనర్లు సుమిత్ కుమార్ గాంధీ, కె.రమేష్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డిఇఓ ఎస్.అబ్రహంలతో పాటు డివిజనల్ , మండల స్థాయి అధికారులకు కలక్టర్ అభినందించారు. ఈ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించాలన్నారు. వీటి ఫలితాలు ఈ నెల 20వ తేదీన విడుదల కానున్నాయన్నారు. అక్టోబర్ 2వ తేదీ నుండి ఏర్పాటు చేస్తున్న గ్రామ

సచివాలయాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలక్టర్ సూచించారు. ఈ మేరకు త్వరలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలక్టర్ తెలిపారు.

**గణనీయంగా తగ్గిన మలేరియా, డెంగ్యూ వ్యాధులుః**

జిల్లాలో మలేరియా, డేంగూ వ్యాధుల పట్ల చేపడుతున్నముందస్తు జాగ్రత్తలతో పాటు ప్రజల్లో కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాల వలన గణనీయమైన తగ్గుదల కన్పిస్తుందని కలక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో గత వారంలో 5 డెంగ్యూ, 3 మలేరియా కేసులు నమోదయ్యాయని, వీటి సంఖ్య క్రమేపీ తగ్గుముఖం పడుతోందన్నారు. జిల్లాలో వచ్చే రెండు నెలల్లో ఈ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు కలక్టర్ ఆదేశించారు. పంచాయతీలో అందుబాటులో ఉన్న ఫాగింగ్ మిషన్లను వినియోగించి దోమల నివారణ చేపట్టాలన్నారు. అదే విధంగా గిరిజన ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలని కలక్టర్ సూచించారు.

జిల్లాలో జరుగుతున్న పౌష్టికాహార మాసం ఉత్సవాలను అన్ని ప్రాంతాల్లో అమలు చేసి వీటియొక్క విశిష్టతను ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు గ్రామ వాలంటీర్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యాక్రమం ద్వారా గర్భందాల్చినప్పటి నుండి వెయ్యి దినాల వరకు పౌష్టికాహారం అందించడం ద్వారా శిశువుల్లో మానసిక, శారీరక ఎదుగుల బాగుంటుందన్నారు. దీని పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

**నో బ్యాగ్స్ డే వుల్లంఘిస్తే కఠిన చర్యలుః**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ప్రతీ శనివారం నో బ్యాగ్ డే ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలక్టర్ మురళీధర్ రెడ్డి పాఠశాల యాజమాన్యాలకు హెచ్చరించారు. జిల్లాలో కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు శనివారంనాడు నో బ్యాగ్స్ డే పాటేంచకపోవడం పై నివేదికలు అందుతున్నాయన్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారులు ఆయా పాఠశాలల పై ఆకస్మిక తనిఖీలు చేసి, అలాంటి వాటి పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ లక్ష్మీశ, జేసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్,.సత్తిబాబు, హౌసింగ్ పిడి వీరేశ్వర్ ప్రసాద్, డిఇఓ ఎస్.అబ్రహం, డిఎంహెచ్ఓ డా. సత్యసుశీల, డిపిఓ నాగేశ్వర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )